సమన్వయంతో పార్టీ విజయానికి కృషి చేయాలి

మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: గత ఎన్నికల్లో ప్రజలు వైసీపీ మీద నమ్మకం ఉంచి అత్యధిక స్థానాలలో గెలిపించారని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని అనేక హామీలు నెరవేర్చారని, అందుకే వచ్చే ఎన్నికల్లో కూడా వైసీపీని మళ్లీ అధికారులకు తీసుకురావాల్సిన బాధ్యత కార్యకర్తలు, నాయకులపై ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. అనకాపల్లి జిల్లా వైసీపీ నూతన కార్యవర్గ నియామకం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగింది. నూతనంగా నియమితులైన కార్యవర్గ సభ్యులను మంత్రి అమర్నాథ్, జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ శాలువాలతో సత్కరించారు. అనంతరం అమర్నాథ్ మాట్లాడుతూ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 55 మందితో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశామని, చాలా కీలకమైన సమయంలో ఈ కార్యవర్గం బాధ్యతలు తీసుకుందని అన్నారు.

గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిందని తెలిపారు. కార్యకర్తలు నాయకులు మధ్య ఏవైనా విభేదాలు ఉంటేవాటిని పక్కనపెట్టి, పార్టీ విజయానికి కృషి చేయాలని, పార్టీ అధికారంలోకి వస్తే మరింతమంది కొత్త వారికి కూడా పదవులు దక్కే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. ఎన్నికల్లో కష్టపడి విజయం కోసం పని చేసే వారిని గుర్తించి, భవిష్యత్తులో వారికి కీలక పదవులు లభించేటట్టు చూస్తామని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. వచ్చే ఐదు నెలలు కష్టపడితే, ఐదేళ్లపాటు మళ్ళీ మన ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని అమర్నాథ్ అన్నారు.

విత్తనాల పంపిణీ అవినీతిపై మొక్కుబడి విచారణ

విశాలాంధ్ర - అనంతగిరి: జిల్లా పరిధిలో అనంతగిరి మండలం వాలాసి పంచాయతీ పరిధిలో రైతులకు విత్తనాలు అందడం లేదని గిరి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సోషల్ మీడియా వేదికగా ఉన్నతాధికారులకు చేరాలని ఉద్దేశంతో అనేక ప్రయత్నాలు చేసి చేశారు. అనంతరం అల్లురి జిల్లా కలెక్టర్‌కు నేరుగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నేపథ్యంలో జిల్లా వ్యవసాయ ఉన్నతాధికారులకు తక్షణం దర్యాప్తు జరిపే గిరి రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల అనుసరించి శనివారం సాయంత్రం వాలాసి పంచాయతీ కేంద్రానికి వచ్చి మొక్కుబడిగా వ్యవసాయ అధికారులకు అనుకూలంగా రిపోర్ట్ లో సిద్ధం చేసుకుని వెళ్లిపోయారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. 250 రూపాయల విలువ గల యూరియాను 480 రూపాయలకు రైతులకు ఇస్తున్నారని అలాగే రాజ్‌మా విత్తనాలు పంచాయతీకి మూడు బస్తాలు మాత్రమే తీసుకొచ్చారని ఆరోపిస్తున్నారు. వీటిపై స్థానిక సచివాలయ అధికారులను ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు చెపుతున్నారని ఇదే విషయం జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశామన్నారు. కానీ వాలసీ పంచాయతీకి వచ్చిన వ్యవసాయ శాఖ అధికారులు బాధలను వినకుండానే వెళ్లిపోయారని గ్రామస్తులు లచ్చన్న, బొడంనాయుడు, బాకా నగేష్ తదితరులు తెలిపారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి సకాలంలో విత్తనాలను అందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించం

విశాలాంధ్ర - పెదబయలు: గిరిజన విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్థానిక ఎంపీటీసీ కిమాంకారి బొంజుబాబు అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలో గల జూనియర్ కళాశాల విద్యార్థి, అలాగే కేజీబీవీలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ శనివారం సాయంత్రం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స నిమిత్తం వచ్చారని, కానీ వారితో పాటు వారి కళాశాల సిబ్బంది ఎవరు కూడా హాజరు కాలేదని వారి యొక్క ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందనే విషయాన్ని కూడా కనీసం చరవాణిలో కూడా పరామర్శించకపోవడం చాలా దారుణమని అన్నారు.

విద్యా ర్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఆ పాఠశాల/కళాశాల వార్డెన్ వారి హెల్త్ అసిస్టెంట్‌ని గాని, సిబ్బందిని గాని పంపించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విషయంపై గురుకుల కళాశాల ప్రిన్సిపాల్‌ని విశా లాంధ్ర వివరణ కోరగా తమ కళాశాల విద్యార్థికి ఆరోగ్యం సరిగ్గా లేక పోవడం వాస్తవమేనని అయితే శనివారం ఉదయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకుని వెళ్లి అన్ని రకాల పరీక్షలు చేయించి వైద్యం చేయించి ఎటువంటి సమస్య లేదని వైద్యాధికారి తెలపడంతో మరల వసతి గృహానికి తీసుకువెళ్లామని, సాయంత్రం సమయంలో కొంచెం జ్వరంగా ఉందని చెప్పడంతో మళ్లీ ఉపాధ్యాయులచే ఆరోగ్య కేంద్రా నికి పంపించామని వైద్యం అనంతరం వసతిగృహానికి తీసుకువచ్చే సామని ప్రస్తుతం విద్యార్థి ఆరోగ్యంగానే ఉన్నారని తెలిపారు.

విశాఖ తూర్పులో ప్రచారాన్ని ప్రారంభించిన ఎంపీ ఎంవీవీ

తొలిరోజు ప్రచారంలో కానరాని అక్కరమాని, వంశీకృష్ణ వర్గీయులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖలో ఎన్నికల వేడి మొదలైంది. విశాఖ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న బిల్డర్ ఎంవివి సత్యనారాయణ విశాఖ తూర్పు సమన్వయకర్తగా నియమించిన రెండు రోజుల్లోనే విశాఖ తూర్పులో ప్రచార పర్వాన్ని మొదలుపెట్టారు. ఆ పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి, తూర్పు టికెట్ ఆశించిన మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, తొమ్మిదో వార్డు కార్పొరేటర్ స్వాతి దాస్ సారథ్యంలో సాగిన ఈ ప్రచారానికి తూర్పు సమన్వయకర్తగా ఇన్ని రోజులు పని చేసిన అక్కరమాని విజయనిర్మల కుటుంబ సభ్యులు ఎంవివి సత్యనారాయణ ప్రచారంలో కానరాకపోవడంపై విస్తృత చర్చ ప్రారంభమైంది. అటు టికెట్ ఆశించిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ కూడా ఈ ప్రచారంలో ఎక్కడ కాన రాలేదు. గడపగడపకు మన ప్రభుత్వం పేరుతో అధికారులను, సచివాలయ సిబ్బందిని వెంటబెట్టుకొని ఎంపీ తన ప్రచార పర్వాన్ని ఆరంభ సూరత్వంగా ప్రారంభించారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. విశాఖ తూర్పు నియోజకవర్గంలో యాదవులకు టికెట్ ఇవ్వకుండా, ఉన్నపలంగా ఓ వ్యక్తిని తీసుకొని వస్తే తాము ఎలా పనిచేస్తామని యాదవ నేతలంతా గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ గడపగడపకు ప్రచారం పేరుతో వైసిపి ప్రభుత్వం చేపట్టిన పథకాలపై విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు.

శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్‌కు లోటస్ అవార్డు

విశాలాంధ్ర - పెందుర్తి: సమాజ సమగ్ర అభివృద్ధి కోసం మెరుగైన సేవలందించేందుకు కృషి చేసిన విశాఖపట్నంలోని నాయుడుతోట శంకర్ ఫౌండేషన్ బహుళ స్పెషాలిటీ కంటి ఆసుపత్రికి, 2023 సంవత్సరానికి గాను లోటస్ అవార్డు, విజన్ 2020 ప్రధానం చేసారు. 50 వేల నగదు బహుమతితో కూడిన ఈ అవార్డును ఆదివారం మధ్యప్రదేశ్‌లోని నీముచ్‌లోని గోమాబాయ్ నేత్రాలయలో జరిగిన 17వ వార్షిక సదస్సులో ద రైట్ టు సైట్ ఇండియా సీఈఓ డాక్టర్ ఫణీంద్ర బాబు అందజేశారని డిజిటల్ కే.బంగార్రాజు తెలిపారు. ఈ అవార్డును శంకర్ ఫౌండేషన్ తరపున డీజీఎం వి.రమేష్ కుమార్, ఏజీఎం కేవీ వేణుగోపాల్, సీనియర్ మేనేజర్ అప్పలరాజు అందుకున్నారు. కమ్యూనిటీ ఆప్తాల్మాలజీ విభాగంలో శంకర్ ఫౌండేషన్‌కు ఈ అవార్డు లభించింది. శంకర్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీలు ఎ.విజయ్ కుమార్, ఎ.కృష్ణ కుమార్ అవార్డు సాధించినందుకు సిబ్బందిని అభినందించారు.

తారకరామ రిజర్వాయర్ తాచేరు డ్యాంను పూర్తి చేయాలి

విశాలాంధ్ర - వి.మాడుగుల: అసంపూర్తిగా ఉన్న తారకరామ రిజర్వాయర్ తాచేరు డ్యాంను పూర్తి చేయాలని పాదయాత్ర చేస్తున్నట్లు మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు ప్రకటించారు. ఆదివారం తారక రామ రిజర్వాయర్ నుండి ఏ గ్రామాలకి నీరు వస్తుందో ఆ గ్రామాల నుండి అనగా మాడుగుల మండలం వీరవిల్లి అగ్రహారం, ముకుందపురం, వంటర్లపాలెం, కేజె.పురం, ఎం.కోటపాడు, ఎంకె.వల్లాపురం, సాగరం, ఎం.కోడూరు, మాడుగుల, తాటిపర్తి గ్రామాల నుంచి ముఖ్య నాయకులు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ ఈ పాదయాత్ర ఈ నెల 29వ తేదీ ప్రారంభమై 30వ తేదీ వరకు పూర్తవుతుందన్నారు. మాడుగుల మండలం వీరవిల్లి అగ్రహారం గ్రామం నుండి పాదయాత్ర ప్రారంభమై ముకుందపురం గ్రామం వయా వంటర్లపాలెం గ్రామం నుంచి కస్ప జగన్నాథపురం గ్రామం వరకు జరుగుతుందన్నారు. అక్కడ మధ్యాహ్నం భోజనం అనంతరం ఎం.కోటపాడు, ఎంకె.వల్లాపురం గ్రామం నుండి ఘాట్ రోడ్ జంక్షన్ వరకు మొదటి రోజు పాదయాత్ర ముగుస్తుందన్నారు. రెండవ రోజు పాదయాత్ర మొదలు ఘాట్ రోడ్ జంక్షన్ నుండి సాగరం గ్రామం వయా ఎం.కోడూరు గ్రామం నుండి మాడుగుల టౌన్ వరకు పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ పాదయాత్ర కార్యక్రమంనకు మాడుగుల నియోజకవర్గంలో ఉన్న మాడుగుల, చీడికాడ, దేవరాపల్లి, కె.కోటపాడు మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కూలిన బస్‌స్టాప్...
నాసిరకం నిర్మాణాలే కారణం...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఆధునిక హంగులతో, నవరత్నాల చిహ్నంతో దాదాపు రూ.40 లక్షలు వెచ్చించి నగరంలో జీవీఎంసీ నిర్మిస్తున్న బస్‌స్టాప్‌లపై తొలి నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నగరంలో 22 బస్‌స్టాప్‌లను లక్షలు వెచ్చించి నిర్మిస్తున్నప్పటికీ నాణ్యతా ప్రమాణాలు గాలికి వది లేసారన్న పత్రికా కథనాలను సైతం జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు పట్టించుకోకుండా పెడచెవిన పెట్టేశారు. జనానికి ఉపయోగపడే చోట బస్‌స్టాప్‌లు నిర్మించకుండా, జనం లేని చోట, ప్రస్తుతం బస్ స్టాపులు ఉన్న పక్కనే మరో బస్టాప్ నిర్మించడంపై అనేక విమర్శలు వెల్లువెత్తాయి. కాంట్రాక్టర్ల లబ్ధి కోసం, ఇంజనీరింగ్ అధికారులు ముడుపుల కోసం, తొలుత ముఖ్యమంత్రి మెప్పుకోసం, జీ 20 సమావేశాల సందర్భంగా ఏయూ అవుట్ గేటు వద్ద నిర్మించిన బస్ షెల్టర్ నమూనాతో నగరంలో అనేక చోట్ల నిర్మాణాలు చేపట్టారు. ప్రతి బస్టాప్‌పై ముఖ్యమంత్రి బొమ్మతో నవరత్నాల చిహ్నంతో నిర్మించడంపై కూడా ప్రయాణికుల్లో తీవ్ర అసహనం వ్యక్తం అయింది. ప్రతి నిర్మాణంలోనూ సీఎం బొమ్మ ఏంటని అనేకమంది ప్రశ్నించారు. తాజాగా ఆదివారం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఉన్న బస్ స్టాప్ కుప్పకూలిపోవడంతో ఈ నిర్మాణాల డొల్లతనం తేటతెల్లమైంది. ఇటీవలే వారం రోజుల క్రితం మేయర్, డిప్యూటీ మేయర్లు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యేతో కలిసి పలు బస్ స్టాప్‌లను ప్రారంభించారు. నిర్మాణంలో ఉన్న ఈ బస్సు బేలో ఆదివారం కావడంతో ప్రయాణికులు లేకపోవడం పెద్ద ప్రమాదమే తప్పింది. లేకుంటే ప్రయాణికులకు అనేకమందికి ప్రమాదం జరిగేదని అనేకమంది అభిప్రాయపడ్డారు. నిర్మాణాల నాణ్యత ప్రమాణాలు గాలికి వదిలేసి, తూతూ మంత్రంగా నిర్మించడం వల్ల ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని అనేకమంది నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ బస్టాప్ ల నిర్మాణం అంతా ఒకే గుత్తేదారుడుకు అప్పగించారని, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు భారీగా ముడుపులు ఇచ్చారన్న ప్రచారం కూడా సాగుతుంది. జీవీఎంసీలో అవినీతి విలయతాండవం చేస్తుంది అనడానికి ఇది ఒక ఉదాహరణ మాత్రంగానే చెప్పవచ్చు. పాలకవర్గం ముగ్గురు షాడో మేయర్ల చేతిలో నడుస్తుందని విపక్షాలు నిత్యం ఆరోపిస్తున్నా పట్టించుకోకుండా అవినీతిమయంగా విశాఖ నగర అభివృద్ధి పనుల్లో కూడా ఆ ముగ్గురు భారీగా ముడుపులు దండుకుంటున్నారని విస్తృత ప్రచారం సాగుతుంది. జీవీఎంసీలో ప్రతి పనికి ఓ రేటు కట్టి భారీ అంచనాలతో పనులు గుత్తేదారులకు అప్పగించడంలో ఆ ముగ్గురు కీలకపాత్ర పోషిస్తున్నారని జీవీఎంసీలో నగ్నసత్యంగా మారింది. జీ 20 సందర్భంగా చేపట్టిన అనేక పనుల్లో నాసిరకం తేటతెల్లమైంది. హడావిడితో, హంగులతో, పనులు చేపట్టి నెల రోజుల్లోనే అనేకచోట్ల ఫుట్ పాత్ నిర్మాణాలు నేలమట్టమయ్యాయి. టిడిపి, సిపిఎం, జనసేన నేతలు ఆందోళన చేపట్టారు. బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఏయూతో కెనడా సంస్థ ఎంఓయూ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వ విద్యాలయంతో కెనడాకు చెందిన ఆరెంజ్ న్యూరో సైన్సెస్ సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఆరెంజ్ న్యూరోసైన్సెస్ సంస్థ సీఈఓ డాక్టర్ వినయ్ సింఘ్లు సంతకాలు చేసారు. కార్యక్రమంలో ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, సైకాలజీ విభాగాధిపతి ఆచార్య ఎం. వి. ఆర్ రాజు, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఎం.జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు. అవగాహన ఒప్పందంలో భాగంగా డిజిటల్ థెరపీ సెంటర్ ఏర్పాటు, పరిశోధకులకు ఉచిత శిక్షణ అందించడం. రూ 10 లక్షలు విలువై థెరపీ లైసెన్సు ఏయూకు అందించనుంది. రెండు సంస్థలు సంయుక్తంగా విద్య, బోధన, పరిశోధన సంబంధ అంశాలలో కలసి పనిచేయాలని నిర్ణయించారు.

ఉప ముఖ్యమంత్రి దృష్టికి గిరిజన ప్రాంత సమస్యలు

విశాలాంధ్ర - అనంతగిరి: గిరిజన ప్రాంతంలో ఉన్న సమస్యలను ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి బుడి ముత్యాల నాయుడు దృష్టికి తీసుకువెళ్లినట్లు ఎస్టీ కమిషన్ సభ్యురాలు కొర్ర రామలక్ష్మి తెలిపారు. ఆమె ఆహ్వానం మేరకు ఆమె ఇంటికి వచ్చిన మంత్రిని సన్మానించారు. ఈ సందర్భంగా పలు విషయాలపై ఇద్దరూ చర్చించారు. ల మన్యంలో పార్టీ ఏ విధంగా ఉంది తదితర విషయాలతో పాటు గిరిజన ప్రాంతంలో అధికంగా ఉండే సమస్యలపై ఉప ముఖ్యమంత్రి హెూదాలో దృష్టి సారించాలని రామలక్ష్మి కోరారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన మంత్రి ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట వైసీపీ నాయకులు పెనుగంటి జగదీష్ రెడ్డి, దుర్గాప్రసాద్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగబందు నియామకంపై హర్షం

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: వైసీపీ అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సీనియర్ నాయకులు అరబీరు జగబందు దంపతులకు మండల వైఎస్సార్ ఎంపీటీసీ సర్పంచ్, పార్టీ మండల నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అరబీరు జగబందు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా వైయస్సార్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనకు అవకాశం ఇచ్చినందుకు గాను అధ్యక్షులు, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి, అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయబోనని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేందుకు శాయశక్తుల కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ 2 భాగ్యవతి, ఎంపిటిసి కమల, మల్లికార్జున్, సర్పంచులు గంగాధర్, నీలకంఠం, నర్సింగరావు, సీనియర్ నాయకులు మూర్తి, సులేమాన్, రామ్మూర్తి, పిత్బస్ కొండలరావు, సన్యాసి, మనీ అప్పారావు, దాసు, తిరుపతి, రాంప్రసాద్, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

మాజీ సైనికుడు కేసు విచారణ పురోగతిపై అసంతృప్తి

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం రేవిడి పంచాయతీ పరిధిలో ఇటీవల మాజీ సైనిక ఉద్యోగి మోపాడ ఆదినారాయణపై జరిగిన హత్యాయత్నానికి సంబంధించి కేసు పురోగతి ముందుకి వెళ్లకపోవడంపై మాజీ సైనిక ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, సభ్యులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. మాజీ సైనిక ఉద్యోగి అయిన మోపాడ ఆదినారాయణపై జరిగిన హత్యాయత్నంపై స్థానిక పోలీస్ స్టేషన్ సిఐ సన్యాసినాయుడిని కలసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీఐ మాట్లాడుతూ పూర్తిస్థాయిలో ఎటువంటి ఆధారం ఇంకా లభ్యం కాలేదని సాంకేతికంగా హెడ్ క్వార్టర్స్ నుంచి తగిన సహాయం తీసుకుని పూర్తిస్థాయిలో దర్యాప్తు ముమ్మరం చేస్తామని ఏది ఏమైనప్పటికీ సైనిక ఉద్యోగికి న్యాయం చేసి తీరుతామని అన్నారు. మాజీ సైనిక ఉద్యోగుల వీర మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సీతాదేవి మాట్లాడుతూ ఊరికి ఒక్కరో ఇద్దరో సైనిక ఉద్యోగంలో చేరతారని తక్కువ అంచనా వేయొద్దని అన్నారు. దేశం కోసం సేవ చేసే సైనికులు రక్షణ రాష్ట్ర స్థాయికి వచ్చేసరికి పోలీస్ డిపార్ట్మెంట్ వారి చేతుల్లో ఉంటుంది కాబట్టి పోలీసు వారు తమకు తగిన న్యాయం చేస్తారని ఆ నమ్మకం మాకు ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ సైనిక ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, వీర మహిళ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో భూలోక మాత పండగ

విశాలాంధ్ర - ఆనందపురం: కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం భూలోకమాత పండగ ఘనంగా జరిగింది. మండలంలో ఎల్వి పాలెం పంచాయతీ పరిధిలో ఉన్న భూలోక మాత అమ్మవారు ఉత్సవాలు చుట్టుప్రక్కల ఉండే ప్రజలు, భక్తులు ప్రతి ఏటా ఇక్కడ ఘనంగా నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా రెండవ రోజు అయిన ఆదివారం అమ్మవారికి భక్తులు ధూప, దీప నైవేద్యాలతో మొక్కులు చెల్లించుకున్నారు. పండగ సందర్భంగా అమ్మవారి గుడి వద్ద భక్తులతో సందడి వాతావరణం ఏర్పడింది.

ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి సేవలు సద్వినియోగం చేసుకోండి..!

విశాలాంధ్ర - భీమిలి: హిందీ భాషతో దేశంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ప్రతీ తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు విజ్ఞప్తి చేశారు. దక్షిణ భారత హిందీ ప్రచార సభ (ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి) ప్రీ ఫైనల్ పరీక్షలు ఆదివారం ప్రారంభమయ్యాయి. చిన్న వయస్సు నుండే హిందీపట్ల పూర్తిస్థాయి అవగాహన కల్పించి హిందీ నేర్పించడంలో తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. భీమిలిలో ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి అభివృద్ధికి కృష్ణారావు మాస్టర్ విశేష కృషి చేస్తున్నారని అన్నారు.

అవినీతి వల్లే కుప్పకూలిన బస్ షెల్టర్

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు

విశాలాంధ్ర - విశాఖ : మూడు రోజులు క్రిందట ప్రారంభోత్సవం చేసిన ఆర్టీసీ కాంప్లెక్స్ దక్షిణం వైపు నూతన బస్ షెల్టర్ ఆదివారం కుప్పకూలిపోవడానికి నిర్మాణం సరిగ్గా లేకపోవడమే కారణమనని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు విమర్శించారు. నగర వ్యాపితంగా జీవీఎంసీ నిధులు నుండి 4 కోట్ల 62 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి ప్రచార ఆర్భాటాలతో కట్టిన బస్ షెల్టర్‌లలో అవినీతి, కాసులకు కక్కుర్తి, అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇది కూలిపోయిందని అభిప్రాయపడ్డారు. ఈ బస్ షెల్టర్ కూలిపోవడానికి కారణాలపై తక్షణమే విచారణ చేసి అందుకు బాధ్యులైన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అప్పన్న నిత్యాన్నదానానికి రూ.2 లక్షలు విరాళం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి నిత్యాన్నదాన ప్రసాదం నిమిత్తం రూ.1,00,000/- విశాఖ, హెచ్.బి.కాలనీ, సింహాద్రపురానికి చెందిన అంబటి సతీష్ కుమార్ దంపతులు, చిన వాల్తేర్‌కు చెందిన వి.వాణి, టి.వి బాను కల్యాణ్‌లు రూ.1,00,000/- చెక్కు రూపంలో పి.ఆర్.ఓ నాయుడు, రాములకు అందించారు. స్వామివారి ప్రత్యేక దర్శనం, వేద పండితులచే ఆశీర్వచనం చేయించి ప్రసాదాలను అందజేశారు. స్వామివారికి భక్తులు, దాతలు ఏమైనా వస్తువులు, ధన, చెక్కు, డిడి రూపేణా విరాళం ఇచ్చినా సంబందిత అధికారి వద్ద తగు రసీదు పొందాలని లేదంటే వారు ఇచ్చినా విరాళాలు స్వామివారికి చెందవు అని అధికారులు తెలిపారు. దాతలకు ఎటువంటి సమాచారం కావాలన్న 9491000635 నెంబర్‌కు సంప్రదించాలని ఇన్‌చార్జ్ కార్యనిర్వహణాకారి వి.త్రినాధరావు కోరారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

గనుల శాఖ ఉపసంచాలకులు సుబ్బారాయుడు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, అందుకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని గనులు శాఖ ఉపసంచాలకులు సుబ్బారాయుడు పిలుపునిచ్చారు. మండలంలోని బవులువాడ పంచాయతీ పరిధిలో శ్రీ సాయి వెంగమాంబ స్టోన్ క్రషర్ ఆవరణలో యజమాని ఆదిశేషయ్య, అమిత్ కుమార్‌లతో కలిసి ఆయన మొక్కలు నాటారు. గనుల శాఖ ఆదేశాలనుసారం యాజమాన్యం మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆదివారం జరిగిన ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో సుబ్బారాయుడు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకుందాం.... ఆరోగ్యంగా ఉందాం అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించి కాలుష్యం నుంచి మనల్ని మనం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో క్రషర్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అంతర్జాతీయ వాసవి క్లబ్ జిల్లా ఎన్నికల చైర్మెన్‌గా శ్రీనాధు శ్రీను

విశాలాంధ్ర - వి.మాడుగుల: అంతర్జాతీయ వాసవీ క్లబ్ 2024 ఎన్నికల కమిటీ చైర్మన్‌గా అంతర్జాతీయ వాసవీ క్లబ్ డైరెక్టర్ శ్రీనాధు శ్రీనును నియమిస్తూ అంతర్జాతీయ వాసవీ క్లబ్ అధ్యక్షులు పాలకుర్తి గాయత్రి దేవి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే డిసెంబరులో జరగనున్న అంతర్జాతీయ నూతన ఎన్నికల నిర్వహణకు గాను ఈయన ఐదుగురు సభ్యులు గల ఎన్నికల కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తారు. సభ్యులుగా డాక్టర్ సిఎస్.కుమార్, కలగర్ల శేషగిరిరావు, కూడా త్రినాధరావు, ఎక్స్ అఫీషియల్ మెంబర్‌గా జిల్లా గవర్నర్ పులపర్తి వెంకట వరహాలరావులు నియామకమయ్యారు. తనపై నమ్మకంతో తనను ఎన్నికల కమిటీ చైర్మన్‌గా నియమించడం పట్ల అంతర్జాతీయ అధ్యక్షురాలు గాయత్రీదేవికి ధన్యవాదాలు తెలియ జేస్తున్నానని శ్రీనాధు శ్రీను తెలిపారు.

వైసీపీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తా

విశాలాంధ్ర - జి.మాడుగుల: వైసీపీ అల్లూరి జిల్లా కమిటీలో పాడేరు శాసనసభ్యురాలు కె.భాగ్యలక్ష్మికి అధిష్టానం రెండవసారి అవకాశం కల్పించడం పార్టీకి శుభ పరిణామం అని అదే కమిటీలో భాగ్యలక్ష్మి ఆశీస్సులతో తనను ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించడం సంతోషంగా ఉందని లంకేల కల్యాణ్ అన్నారు. తనను జిల్లా కమిటీలో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించేందుకు కారణమైన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మెడికల్ కౌన్సిల్ నెంబర్ నర్సింగరావు దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ శ్రేణులు, అభిమానులతో ఆదివారం ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనమీద నమ్మకం ఉంచి పదవి అప్పగించడంతో పార్టీ కోసం మరింత కష్టపడి రాబోవు సార్వత్రిక ఎన్నికలలో వైసీపీని రెండవ సారి మరింత మెజార్టీతో అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు మహేష్, రమణ మూర్తి, కాసులమ్మ, గృహసారుదులు రవీంద్ర, ఈశ్వర్ నాయుడు, శ్రీను, శోభన్ బాబు, వెంకట రత్నం, వార్డు మెంబర్లు రాజేశ్వరీ, జయసుధ, మాజీ సర్పంచ్ దేముళ్ళ నాయుడు, మాజీ వైస్ ప్రెసిడెంట్ అప్పారావు, మాజీ వార్డ్ వార్డు మెంబర్లు కోటేశ్వరరావు, నగరాజు, సీనియర్ నాయకులు రామారావు, రాజారావు పాల్గొన్నారు.

యువ క్రికెటర్లకు ఏపీఎల్ మంచి వేదిక

–1983 ప్రపంచ కప్ హీరో కృష్ణమాచారి శ్రీకాంత్

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: ఆంధ్ర క్రికెట్ పని తీరు అద్భుతం అని ఏసీఏ అధ్యక్షులు పి. శరత్ చంద్రా రెడ్డి, కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డి లను ప్రపంచ కప్ హీరో, ఇండియా టెస్ట్ కెప్టెన్, మాజీ బిసిసిఐ సీనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్ కృష్ణమాచారి శ్రీకాంత్ ప్రశంసించారు. ఆదివారం డా. వైయస్సార్ ఏసీఏ విడిసిఏ క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డి, అంతర్జాతీయ ప్లేయర్ కె. ఎస్. భరత్ తో కలిసి ఆయన మాట్లాడారు. ఆంధ్రలో ప్రతిభ ఉన్న క్రికెటర్లు చాలా మంది ఉన్నారని, అలాంటి వారి ప్రోత్సాహం కోసం ఏపీఎల్ ఉపయోగ పడుతుందని అన్నారు. రాబోవు రోజుల్లో ఆంధ్ర నుంచి మరింత మందిని దేశానికి ప్రాతనిధ్యం వహించే క్రికెటర్లను తయారు చేయాలని ఏసీఏ అధ్యక్ష, కార్యదర్శులు పి.శరత్ చంద్రా రెడ్డి, ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డిలకు కృష్ణమాచారి శ్రీకాంత్ సూచించారు. ఆంధ్రలో యువ క్రికెటర్ల ప్రతిభకు కొదవ లేదని అన్నారు. యువ క్రికెటర్ల ప్రతిభను గుర్తించేందుకు ఏపీఎల్ మంచి వేదిక అని అన్నారు. దీని ద్వారా జాతీయ స్థాయిలో ఆడేందుకు ఏంతో మందిని తయారు చేయడానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. క్రీడాకారుల్లో నైపణ్యాభివృద్ధి కోసం వైజాగ్ స్టేడియాన్ని ఏంతో అభివృద్ధి చేశారని అభినం దించారు. ఫ్లైట్‌లో వచ్చేటప్పుడు కొందరు సింహాచలం అప్పన్న స్వామిని దర్శించు కావాలని సూచించడంతో అక్కడకు వెళ్లేందుకు తన ప్రోగ్రాంలో లేకపోయినా వెళ్లి స్వామిని దర్శించుకున్నాని వెల్లడించారు.

ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది నిర్వహించిన ఏపీఎల్ -1 కు బాగా ఆదరణ పెరిగిందని, ప్రస్తుతం నిర్వహిస్తున్న ఏపీఎల్ -2 కు మరింత ఆదరణ వచ్చిందని అన్నారు. అంతకు ముందు ఆంధ్ర క్రికెట్ సంఘం మాజీ కార్యదర్శి ఎన్.వెంకట్రావ్ పేరుతో విశాఖ స్టేడియంలో ఓ స్టాండ్ ను కృష్ణమాచారి శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ అధ్యక్షులు పి. శరత్ చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు పి. రోహిత్ రెడ్డి, సిఈఓ ఎం.వి. శివారెడ్డి, ఆపెక్స్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్యాన్సర్ ఆసుపత్రికి విరాళం

విశాలాంధ్ర – విశాఖ సిటీ: ఎల్.ఐ.సి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ సంస్థ లయన్స్ క్యాన్సర్ అండ్ జనరల్ హాస్పిటల్ నకు మారుతి 2 డీ ఏకో అంబులెన్స్ వాహనాన్ని విరాళంగా అందజేశారు. అదేవిధంగా రూ. 18 లక్షలు విలువ చేసే నాలుగు ఫోర్బ్స్ గల అల్ట్రా సౌండ్ మెషిన్ కూడా ఉచితంగా ఆ ఆసుపత్రికి అందజేశారు. ఎల్.ఐ.సి మేనేజింగ్ డైరెక్టర్ మినీ ఐపీఈ, ఎల్.ఐ.సి సౌత్ సెంట్రల్ జోనల్ మేనేజర్ ఎల్. కె. శ్యాంసుందర్ చేతుల మీదుగా వీటిని ఆసుపత్రి యాజమాన్యానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్యాన్సర్ అండ్ జనరల్ ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీ ఆచార్య వి. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అదునాతన సదుపాయాలతో పాటు, ఆరోగ్య శ్రీ సేవలు కూడా తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.ఐ.సి విశాఖపట్నం డివిజనల్ మేనేజర్ శారదా ప్రసాద్ దాస్, మార్కెటింగ్ మేనేజర్ బిఎస్ చక్రవర్తి, మేనేజర్ సేల్స్ సుబ్బారావు, లయన్స్ క్యాన్సర్ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కళ్యాణ్ ప్రసాదు, డాక్టర్ పాత్రో, శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లేని గ్రామాలకు విద్యుత్ సౌకర్యం

విశాలాంధ్ర – జీకే వీధి: అల్లూరి జిల్లా పరిధిలోని ఏజెన్సీ ప్రాంతంలో విద్యుత్ లేని గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని విద్యుత్ శాఖ యస్ ఈ ఎల్ మహేంద్ర నాథ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ సదుపాయం లేని గ్రామాల ప్రజలు వారి యొక్క దరఖాస్తులను సంబంధిత సచివాలయంలో గాని, మండల పరిషత్‌లో గాని, దగ్గరలో ఉన్న విద్యుత్ శాఖ కార్యాలయంలో గాని అందించాలని, సదరు గ్రామంలో ఎన్ని కుటుంబాల వారు నివసిస్తున్నారో కూడా దరఖాస్తులలో పొందుపరచాలని, దరఖాస్తుల ద్వారా తెలియపరచిన విద్యుత్ లేని గ్రామాలకు తమ శాఖ ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకునెందుకు ఆ దరఖాస్తుల ద్వారా వివరాలు సేకరించి అవసరమైన విద్యుత్ సదుపాయాలు కల్పించబడిందని ఆయన తెలియజేశారు.

డ్యురియన్ ఫర్నిచర్ స్టోర్ ప్రారంభం

విశాలాంధ్ర – విశాఖ సిటీ: భారతదేశంలో అత్యంత విశ్వసనీయ లగ్జరీ ఫర్నిచర్ బ్రాండ్ డ్యురియన్ ఫర్నిచర్ శనివారం విశాఖపట్నంలో స్టోర్‌ను ప్రారంభించింది. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వారి మొదటి స్టోర్ అని ఆ స్టోర్ ప్రతినిధి చెప్పారు. అత్యాధునిక గృహాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దడానికి రూపొందించిన అధిక-నాణ్యత జీవనశైలి ఫర్నిచర్ పీస్‌లను ఇది ప్రదర్శిస్తుం దన్నారు. ఈ స్టోర్ రైల్వే డిఆర్ఎమ్ ఆఫీసు ఎదురుగా దొండపర్తిలో ఉందని, 7000 చదరపు అడుగుల ఫ్రాంచైజీ స్టోర్ ను హరి ప్రసాద్ కొంచాడ నిర్వహిస్తున్నారన్నారు. నాణ్యత, మన్నిక పట్ల పూర్తి నిబద్ధతను డ్యురియన్ ఫర్నిచర్ కలిగి ఉందని, ప్రతి ఫర్నిచర్ పీస్ సుదీర్ఘకాల పనితీరు అత్యున్నత ఆకర్షణను నిర్ధారించడానికి పూర్తి నైపుణ్యంగా రూపొందించబడిందని చెప్పారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండోదశ అడ్మిషన్లు

విశాలాంధ్ర – చింతూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీలో ప్రవేశాలకు రెండో దశ అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రత్నమణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28వతేది నుంచి సెప్టెంబర్ ఒకటో తేది వరకు రెం డో దశ అడ్మిషన్ల దరఖాస్తులు స్వీకరిస్తామని వివరించారు. తమ కళాశాలలో బీఏ ఆనర్స్ పొలిటికల్ సైన్స్, బిఏ ఆనర్స్ ఎకనామిక్స్ కోర్సు ఉందన్నారు. అలాగే బీకాం ఆనర్స్ జనరల్ మైనర్ కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీ ఆనర్స్ కంప్యూటర్ సైన్స్, బియస్సి ఆనర్స్ జంతు శాస్త్రం, బియస్సి ఆనర్స్ రసాయన శాస్త్రం డిగ్రీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మొదటి ఫేజ్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు తరగతులు ప్రారంభమైనట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిం చే జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన తమ విద్యార్థులకు అందించబడుతుందని స్పష్టం చేశారు. డిగ్రీ కోర్సుల విద్యా బోధనతోపాటు ప్రభుత్వ ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన శిక్షణ అందిస్తామని తెలిపారు.

చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర – చింతూరు: చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, ఆసుపత్రిలో పని చేస్తున్న డాక్టర్లకు నివాస భవనాలు కేటాయించి ఆసుపత్రి చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య, మండల అధ్యక్షులు డివిఎస్ఎన్ రమణ రెడ్డి డిమాండ్ చేసారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సర్వీసు అభినందనీయమని అన్నారు. ప్రస్తుతం వస్తున్న రోగులకు సరిపడా బిల్డింగ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. చింతూరు ఆసుపత్రి చుట్టూ ప్రహరీ వెంటనే నిర్మించాలని, చింతూరు కూనవరం విఆర్ పురం లలో ఉన్న డాక్టర్లకు నివాస భవనాలు నిర్మించి పర్మినెంట్ డాక్టరులను నియమించాలని డిమాండ్ చేశారు.

29న తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర – పెందుర్తి: ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహించనున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ వెల్లడించారు. ఆదివారం మన్ కి బాత్ 104 ఎపిసోడ్‌లో మాట్లాడిన ప్రధాని సంస్కృతి, విలువలు, సాంప్రదాయాలు, తెలిపేదే తెలుగు భాష అని పేర్కొన్నారు. బిజెపి పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రామునాయుడు ఆధ్వర్యంలో ప్రధాని మనసులోని మాట కార్యక్రమాన్ని పిల్లలకు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా దినోత్సవ నిర్వహణపై ప్రధాని నరేంద్ర మోడీ కీలక ప్రకటన చేశారు. ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహిస్తామని ప్రకటించారు. మాతృభాషతో అనుసంధానమైతే.. మన సంస్కృతి, విలువలు, సంప్రదాయాలతో మంచి బంధం ఏర్పడుతుందని దేశంలోని వారసత్వ భాషల్లో తెలుగు కూడా ఒకటని ప్రధాని తెలిపారు. తెలుగు సాహిత్యం, వారసత్వ సంపదలో భారతీయ సంస్కృతికి సంబంధించిన అనేక అద్భుతాలు ఉన్నాయని, తెలుగు వారసత్వాన్ని యావత్ దేశానికి అందించే ప్రయత్నం చేస్తామని ప్రధాని చెప్పారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఓబీసీ జనరల్ సెక్రెటరీ ఎర్ర అచ్చం నాయుడు, పెందుర్తి రూరల్ మండలం అధ్యక్షులు కాళ్ళ జగన్మోహన్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా నిలిచిన భారీ వాహనం

విశాలాంధ్ర – సీలేరు: జికేవీధి మండలం దారకొండ శ్రీదారాలమ్మ తల్లి గుడి కింద మలుపు వద్ద భారీ వాహనం ప్రధాన రహదారికి అడ్డంగా నిలిచిపోవడంతో సుమారు 4 గంటల పాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. చింతూరు నుండి పెంటపాడు వద్ద హైవే రహదారి నిర్మాణానికి సంబంధించిన మిషన్ తీసుకువెళు తూ దారాలమ్మ తల్లి ఘాట్ రోడ్డులో ఎదురుగా వస్తున్న ఆటోకు సైడ్ ఇచ్చే క్రమంలో లారీ రహదారికి అడ్డంగా ఎటూ కదలకుండా ఇరుక్కుపోయింది. దీంతో ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు రాకపోకలు స్థంభించాయి. దారకొండ గ్రామం నుండి లారీ డ్రైవర్ ట్రాక్టర్‌ను తీసుకువెళ్లి ప్రక్కన లెవల్ చేసి వాహనాలు వెళ్లే ఏర్పాటు చేసారు. అనంతరం లారీని ప్రక్కకు తీయడంతో ట్రాఫిక్ సమస్య తీరింది.

ప్రైవేట్ మందుల షాపులను ఆశ్రయిస్తున్న విద్యార్థులు

విశాలాంధ్ర – హుకుంపేట: మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులు ప్రైవేట్ మందుల షాపులను ఆశ్రయిస్తున్నారు. పొట్టంగి యశ్వంత్ కుమార్ 10వ పదవ తరగతి, ఏం శ్రీను 9వ తరగతి, పి,రోషన్ 8 తరగతితోపాటు సుమారు 20 మంది విద్యార్థులకు చేతులపై కాళ్లపై గజ్జి కురుపులు తీవ్ర రూపం దాల్చడంతో నడవలేని స్థితిలో ఉన్నా ఉపాధ్యాయులు కానీ వార్డెన్ కానీ స్పందించకపోవడంతో వీరు స్థానిక మందులు షాపులో మందులు కొనుగోలు చేసి చికిత్స పొందుతున్నారు. అయితే వసతి గృహంలో విద్యార్థులకు ఆరోగ్య విషయంలో పరిశీలించి ఆరోగ్య కార్యకర్తలను నియమించకపోవడంలో ఐటీడీఏ అధికారులు సీతకన్ను వేయడం వారికి ఎటువంటి చిన్నపాటి జ్వరం వచ్చినా సహెూ ఉపాధ్యాయులను గాని విద్యార్థులను గాని ఆసుపత్రికి పంపించి చికిత్స చేయవలసిన పరిస్థితులు ఏర్పడింది. వసతి గృహంలో ఆరోగ్య కార్యకర్త ఉండటంవల్ల రాత్రి పగలు వారిని చూసుకుంటూ వారి ఆరోగ్యాలు కాపాడుకుంటూ వచ్చేవారు. స్వచ్ఛంద సంస్థలు గాని విద్యార్థి సంఘం నాయకులు గానీ అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వ హించిన ఆరోగ్య కార్యకర్తలు నియమించడంలో అధికారులలో స్పందన కనిపించకపోవడం శోచనీయమని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. విద్యార్థుల ఆరోగ్యాలపై శ్రద్ధ వహించవలసిన అధికారులు సైతం అంటీ అంటనట్టు వ్యవహరిస్తున్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు ఆరోగ్య విషయంలో ఏమైనా అనుకొని సంఘటనలు జరిగినట్లయితే వార్డెన్లను బాధ్యులు చేస్తూ సస్పెన్షన్ వేటుతో చేతులు దులుపుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని ప్రతి వసతి గృహంలో విద్యార్థుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వారి ఆరోగ్యాలను కాపాడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఏయూతో యూకే యూనివర్సిటీ ఎంఓయూ

విశాలాంధ్ర – విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వవిద్యాలయంతో యూకేకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ ద హైలాండ్స్ అండ్ ఐస్లాండ్స్ విద్యా అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, సౌత్ ఇండియా బ్రిటీష్ కౌన్సిల్ డైరెక్టర్ జనర పుష్పనాథన్, యూకే ఇంటర్నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ కమీషనర్ సనమ్ అరోరా ఈ ఎంఓయూపై సంతకాలు చేసారు. అవగాహన ఒప్పందంలో భాగంగా రెండు యూనీవర్సిటీలు విద్యా, ఉద్యోగ అంశాల్లో పరస్పరం సహకారం అందించుకోనున్నాయి. ఈ సంద ర్భంగా ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఈ ఎంఓయూలో భాగంగా ఎంబీఏ, ఎమ్మెస్సీ అప్లైయిడ్ డేటా ప్రోసస్ కోర్సులను రెండు యూనివర్సిటీలు సంయుక్త సహకారంతో నిర్వహించ నున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏ విద్యార్థి అయినా ఏయూ సహకారంతో ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు. యూకే ఎడ్యుకేషన్ పాలసీలో భాగంగా ఈ ఎంఓయూ ద్వారా విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలను కల్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఆకాంక్షకు, సూచనలకు అనుగుణంగా ఏయూ విద్యార్థులకు ప్రపంచ టాప్ యూనివర్సిటీల్లో ఉ న్నత విద్యను అందించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, బేమ్ గ్లోబల్ సొసైటీ సీఈఓ నవిందర్ కెల్లిష్, ఏయూ ఇంటర్నేషనల్ అఫైర్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాసరావు, ఏయూ మీడియా రిలేషన్స్ డైరెక్టర్ ఆచార్య చల్లా రామకృష్ణ పాల్గొన్నారు.

ఏపీఐఐసీ చైర్మన్‌ను కలిసిన వెంకటరమణారెడ్డి

విశాలాంధ్ర – పెదగంట్యాడ: ఏపీఐఐసీ చైర్మన్, కొత్త కమిషనర్ జయచంద్ర, రఘులని కార్పొరేటర్ పులిలకలిసినా కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి తరపున విశాఖ పార్లమెంటరీ నియోజక వర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి కలిశారు. పెద గంట్యాడతో ముడిపడి ఉన్న దాసరి వీధి, దల్లి వీధి డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చాలా కాలంగా మీ దృష్టిలో ఉంచిన సమస్య ఇంకా అలానే ఉందని, అలాగే కండిపిల్లి వీధి రహదారి,

వర్షాకాలంలో ముంపునకు గురి కాకుండా శాశ్వత చర్యలు తీసుకొని వార్డు అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని వినతి అందించారు. ఈ కార్యక్రమంలో దొమ్మేటి అప్పారావు, సంపంగి సూరిబాబు, శ్రిముసిరీ శ్రీనివాస రావు, పెద్దాడ సోము నాయుడు, ఏళ్లంకి రమణ, సోము నాయుడు, రాజు తదితరులు పాల్గొన్నారు.

చేనేత వర్గాలు రాజకీయంగా ఎదగాలి

విశాలాంధ్ర – గాజువాక: రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలు పద్మశాలి కులస్తులను తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని, రాజకీయంగా చేనేత వర్గాలను ఎదగనీయకుండా అగ్రవర్ణాలు ప్రయత్నం చేస్తున్నాయని పద్మశాలి గర్జనలో పెద్దలు గర్జించారు. ఆదివారం గాజువాకలో జరిగిన ఆల్ ఇండియా వివర్స్ ఫెడరేషన్ సదస్సులో అఖిల భారత పద్మశాలి సంఘం విశాఖ జిల్లా అధ్యక్షుడు వానపల్లి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు బందారు ఆనంద్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత కులస్తులంతా ఒకే తాటిమీదకి రావాలని, ఇప్పటివరకు మన చేనేత వర్గానికి రాజకీయంగా ఎదుగుదల లేదని, రానున్న రోజుల్లో చేనేతలు అందరూ రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఐక్యంగా ఉంటేనే చేనేతలు ఎదగడానికి దోహత పడుతుందన్నారు, మన కంటే తక్కువ శాతం వున్న బీసీ ల్లో అనేకమంది చట్టసభలకు వెళ్తున్నారని అన్నారు. ఈ రాష్ట్రంలో ఒక్క ఎమ్మెల్యే కూడా పద్మశాలి కులస్తులు లేకపోవడం బాధాకరమన్నారు. మాజీ మంత్రి, నిమ్మల కృష్ణప్ప, రాజ్యసభ సభ్యులు జీవియల్ నర్సింహారావు, ఆప్కోస్ చైర్మన్ గంజి చిరంజీవి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎమ్మెల్సీ పోతుల సునీత , మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ , వావిరాళా సరళ దేవి, చేనేత కోఆర్డినేటర్ సూరిశెట్టి సూరిబాబు తదితరులు ప్రసంగించారు. జనాభాలో అధిక శాతం ఉన్న పద్మశాలి కులస్తులకు రానున్న ఎన్నికల్లో తగినన్ని ఎమ్మెల్యే స్థానాలు, ఎంపీ స్థానాలు ఇచ్చిన వారికే తమ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా కుల సంఘం పెద్దలు తెలియజేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుండే కాకుండా రాష్ట్ర నలుమూలల నుండి చేనేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మికి అభినందన

విశాలాంధ్ర – కొయ్యూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా వైసిపి అధ్యక్షురాలిగా మరో మారు ఎంపికైన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని పలువురు మండల నేతలు ప్రజాప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రెండోసారి జిల్లా అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎంపికైన భాగ్యలక్ష్మిని చింతపల్లి ఏఎంసీ చైర్ పర్సన్ జైతి రాజులమ్మ, కొయ్యూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రీమల గంగాధర్, మాజీ సర్పంచ్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నీలపు సూరిబాబు తదితరులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లా కమిటీలో ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎన్నికైన గంగాధర్ సూరిబాబులను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. పార్టీ బలోపేతానికి అంతా సమిష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

రోడ్లపై పశువులు తిష్ట - వాహనదారుల కష్టాలు

విశాలాంధ్ర – వి.ఆర్.పురం: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల పశువులకు కట్టడి లేకుండా పోవడం వలన ప్రధాన రహదారుల్లో రోడ్లపై తిష్ట వేస్తూ తిరిగాడుతున్నాయి. శబరి వంతెన వద్ద నుండి రేఖపల్లి మీదుగా ఉన్న అర్ అండ్ బి రహదారిలో ప్రతిరోజూ సాయంత్రం వేళల్లో రోడ్లపై పశువుల గుంపులు, గుంపులుగా చేరి వాహనదారుల రాకపోకలకు ప్రమాద భరితంగా మారుతున్న దుస్థితి దాపురించిందని వాహన చోదకులు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. ఇదిలా ఉంటే ఎక్కడ పడితే అక్కడ పశువులు మల మూత్ర విసర్జన చేయడంతో అపరిశుభ్రత లోపించి పేడ మూత్రం వేయడం తో పారిశుధ్యం తాండవిస్తోందని, ఫలితంగా రోడ్డు అంతర్గత వీధులు పేడతో దుర్వాసన, దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఈక్రమంలో దోమ కాటు పెరిగిందని ప్రజలు వాపోతన్నారు. అసలే వర్షాలు అపై దోమలతో డెంగ్యూ, మలేరియా విష జ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయని ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత గ్రామ పంచాయతీ అధికారులు స్పందించాలని వెంటనే ఆయా గ్రామ రైతుల పశువులు కట్టడి చేసి పారిశుధ్య నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు.

ఏజెన్సీ నిరుద్యోగ యువతకు ఉపాధి

విశాలాంధ్ర – మారేడుమిల్లి: ఏజెన్సీ ప్రాంతంలో నిరుద్యోగులైనటువంటి యువతీ యువకులకు కులంతో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉన్నతి కార్యక్రమం ద్వారా ఉపాధి కల్పించబడునని వెలుగు ఏపీడీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 సంవత్సరం నుండి ఉపాధి హామీలో 100 రోజులు పని పూర్తి చేసుకున్న కుటుంబంలో ఎవరైనా టెన్త్ నుండి డిగ్రీ వరకు చదువుకున్న నిరుద్యోగులు ఉంటే వారికి మూడు నెలల పాటు ఉచిత భోజన వసతులు ఏర్పాటు చేసి వైటీసీలో జరుగుతున్న కంప్యూటర్ పరిజ్ఞానం, ఇంగ్లీష్ కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్ సూపర్వైజర్ కోర్సులో శిక్షణ ఇచ్చి ప్రైవేట్ సంస్థల ఉద్యోగం కల్పించబడినని, అంతేకాక కేంద్ర ప్రభుత్వం అదనపు ఉపయోగాలకు తీసుకోబడునని, సోమవారం రంపచోడవరం వైటీసీలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆసక్తి కల నిరుద్యోగ యువతి యువకులు తమ కుటుంబ ఎన్ ఆర్ జి ఎస్ కార్డుని ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా కార్డుదారుడు వందరోజుల పని పూర్తి చేసినది లేనిది తెలుసుకొని మీ యొక్క విద్యార్హత, రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్, ఎన్ ఆర్ జి ఎస్ కార్డ్, నాలుగు పాస్ ఫోటోలతో రంపచోడైన వై టి సి లో హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాల కోసం ఈ కింది నెంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర – ఆనందపురం: జోన్ 3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆనందపురం మండలంలో లైన్ మెయింటెనెన్స్ కోసం సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ సురేష్‌కుమార్ తెలిపారు. ఎలక్ట్రికల్ సర్వీస్‌కు ఆధార్ నెంబర్‌ను ఏరియా లైన్ మాన్ గాని, కరెంట్ ఆఫీస్ వద్ద గాని, బిల్ కలెక్టర్ వద్ద గాని, ఏపీ ఈపీడీసీఎల్ వెబ్సైట్ నందు గాని నమోదు చేసుకోవచ్చన్నారు.

దొంగలే, దొంగ దొంగ అన్న చందంగా టీడీపీ విధానం

విశాలాంధ్ర – చింతపల్లి: తెలుగుదేశం పార్టీ శ్రేణుల తీరు దొంగలే, దొంగ దొంగ అని అరిచిన చందంగా ఉందని స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. వివిధ పంచాయతీలకు చెందిన సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులతో కలిసి ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ అధికార వైకాపా పై అపనిందలు వేయడం తగదన్నారు. గిరిజన చట్టాలు, హక్కులకు నష్టం కలిగించే విధంగా బాక్సైట్ తవ్వకాలకు అనుమతులు ఇచ్చిన తెదేపా నేడు ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్టుపై వైకాపా ప్రభుత్వాన్ని తప్పు పట్టడం విడ్డూరంగా ఉందన్నారు. బాక్సైట్ జీవోలతోపాటు, నేడు మన్యంలో జరుగుతున్న మైనింగ్ అనుమతులన్నీ తెలుగుదేశం ప్రభుత్వంలో ఇచ్చినవేనని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గిరిజనులకు నష్టం కలిగించే ఏ ఒక్క కార్యక్రమం వైకాపా ప్రభుత్వం చేపట్టలేదన్నారు. నాడు తెలుగుదేశం ప్రభుత్వం బాక్సైట్ అనుమతులకు జీవోలు జారీ చేసిన విషయంపై ఆనాడు రాద్ధాంతం చేసింది, నేడు ఆ పార్టీలో ఉన్న మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కాదా అని ఆమె ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బాక్సైట్ తవ్వకాల అనుమతుల జీ ఓ 97 ను రద్దు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఎర్రవరం హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం పై వైకాపా ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. గిరిజనులకు నష్టం కలిగించే ఏ ప్రాజెక్టులు మన్య ప్రాంతంలో నిర్మించే అవకాశం లేదన్నారు. ప్రతిపక్ష నాయకులు పనిగట్టుకుని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారనీ, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలను నేరుగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి వెనువెంటనే నిర్ణయాలు తీసుకుంటున్న భాగ్యలక్ష్మి పై తెదేపా శ్రేణులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు గమనిస్తున్నారని, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి గడపకు సంక్షేమ పథకాలను చేరువ చేస్తున్న వైకాపా ప్రభుత్వానికి రాబోవు సార్వత్రిక ఎన్నికలలో తిరిగి అధికారాన్ని కట్టబెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆమె జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలత, చౌడుపల్లి, తాజంగి, కిటుముల సర్పంచ్ లు గెమ్మెల లలిత, వంతల మహేశ్వరి, గెమ్మెల రమణమ్మ, చింతపల్లి, చౌడుపల్లి ఎంపీటీసీ సభ్యురాళ్ళు చిందాడ జయలక్ష్మి, లువ్వాబు మీనాకుమారి లు పాల్గొన్నారు.

ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి : సీనియర్ సివిల్ జడ్జి గంగరాజు స్పష్టీకరణ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : సంపూర్ణ విషయ పరిజ్ఞానంతో ప్రశ్నించేతత్వాన్ని ప్రజలు అలవరచుకోవాలని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.గంగరాజు పేర్కొన్నారు. దీనివల్ల వ్యవస్థలో లోపాలను సరిదిద్దుకో వచ్చన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయం, మండల న్యాయ సేవా అధికార సంస్థ సంయుక్త నిర్వహణలో ఆదివారం శ్రీగౌరీ గ్రంథాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఏ సమస్యనైనా రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని, అందుకు లోక్ అదాలత్ దోహద పడుతుందన్నారు. వివాదాల పరిష్కారానికి ప్రభావవంతమైన సాధనం లోక్ అదాలత్ అని అన్నారు. అల్పాదాయ వర్గాల ప్రజలకు లోక్అదాలత్ ఉచిత న్యాయ సహాయం అందిస్తుందన్నారు. న్యాయ స్థానంలో లేదా వ్యాజ్యానికి ముందు దశలో పెండింగ్లో ఉన్న వివాదాలు,కేసులను సామరస్యంగా లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే, రాజీ చేసుకునే అవకాశం ఉందన్నారు. వ్యయప్రయాసలు ఏమీ లేకుండా కక్షిదారులకు మేలు చేసేలా ఉన్న లోక్ అదాలత్ సేవలను క్షేత్ర స్థాయిలో ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు విస్తృతంగా ప్రచారం చేయాలని గంగరాజు పిలుపునిచ్చారు. రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.వి.విజయ లక్ష్మి, మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.శివకిరణ్‌లు మాట్లాడుతూ. సత్వర న్యాయానికి, న్యాయ సహాయానికి లోక్ అదాలత్‌ను సద్వి నియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అందరికీ అందుబాటులో న్యాయాన్ని ఉంచడమే లోక్అదాలత్ లక్ష్యమన్నారు. సమాచార హక్కు, వినియోగదారుల రక్షణ, మానవ హక్కులు, ప్రజారోగ్యం, మహిళ, గృహ హింస, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల అత్యాచార నిరోధక మొదలగు ప్రజా ప్రయోజన చట్టాలు, ప్రాథమిక హక్కులు, విధులు, ఎఫ్.ఐ.ఆర్., మనోవర్తి అంశాల గురించి వారు సమావేశంలో వివరించారు. శ్రీ గౌరీ గ్రంథాలయం కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జన శిక్షణా సంస్థాన్ డైరక్టర్ చౌక్కావు అప్పల నాయుడు, గ్రంథాలయ అధ్యక్షుడు డి.నూక అప్పారావు, కోశాధికారి భీశెట్టి కృష్ణఅ-ప్పారావు, సభ్యులు బొడ్డేడ జగ్గఅప్పారావు, కాండ్రేగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం న్యాయ మూర్తులను శ్రీగౌరీ గ్రంథాలయం సత్క రించింది. ఇలా ఉండగా జన శిక్షణా సంస్థాన్ సహకారంతో మూడు నెలలుగా శ్రీ గౌరీ గ్రంథాలయం ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కుట్టు శిక్షణా తరగతులు ఆదివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలకు న్యాయ మూర్తులు జి.గంగరాజు, బి.వి.విజ యలక్ష్మి, ఎం.శివ కిరణ్‌లు సర్టిఫికేట్లును అందజేశారు. కార్యక్రమంలో టైలరింగ్ శిక్షకురాలు రాపేటి ప్రేమలత పాల్గొన్నారు.

ఎక్స్ పర్ట్ సేఫ్టీ సర్వీసెస్ ద్వారా యువతకు ఉపాధి

ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్

విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తిలో ఎక్స్ పర్ట్ సేఫ్టీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ హాజరై రిబ్బన్ కట్ చేసి నూతన కార్యాలయాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించే విధంగా ఎక్స్ పర్ట్ సేఫ్టీ సర్వీసెస్ ఉపయోగపడతుందని అభిప్రాయపడ్డారు. ఎక్స్ పర్ట్ సేఫ్టీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం మరిన్ని సంస్థలు పెట్టి దినదిన అభివృద్ధి చెందాలని తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శరగడం నరసింహమూర్తి, మాజీ ఎంపీటీసీ సభ్యులు గొర్లె రామునాయుడు, నరవ బంగారు నాయుడు, కిల్లి అప్పారావు పాల్గొన్నారు

ఇండియన్ ఆయిల్ బ్రాండ్ అంబాసిడర్‌గా సెలబ్రిటీ చెఫ్ సంజీవ్ కపూర్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఇండియన్ ఆయిల్ తన వినూత్నమైన ఇండేన్ 'ఎక్స్ ట్రా తేజ్' ఎల్పీజీ బ్రాండ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా సెలబ్రిటీ చెఫ్ సంజీవ్ కపూర్‌ను నియమించింది. ఇండేన్ ఎక్స్ ట్రా హెూటలియర్ హార్మనీ మీట్ ఇటీవల బెంగుళూరులో నిర్వహించారు. ఈ మీట్లో సంజీవ్ కపూర్ నటించిన ఎక్స్ ట్రా తేజ్ టీవీ వాణిజ్య ప్రకటనను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ డైరెక్టర్ (మార్కెటింగ్) సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ మొదట్లో దేశీయ విభాగాలపై దృష్టి సారించిందన్నారు. కంపెనీ ఇప్పుడు వాణిజ్య రంగాలకు తన నైపుణ్యాన్ని విస్తరించిందని తెలిపారు. మార్కెట్లో 49 శాతం వాటాను కలిగి ఉందన్నారు. ఇండియన్ ఆయిల్ 16 కోట్ల మంది వినియోగదారులకు కనెక్షన్లను అందించిందన్నారు. ప్రతిరోజూ 27 లక్షల సిలిండర్లను పంపిణీ చేస్తుందన్నారు. విస్తారమైన డిస్ట్రిబ్యూటర్ నెట్‌వర్క్, ఆధునిక ఎల్పీజీ బాట్లింగ్ ప్లాంట్ల ద్వారా ఈ విజయానికి బలం చేకూరిందన్నారు. ఇండియన్ ఆయిల్ ప్రోగ్రెసివ్ ప్రాడక్ట్ లైనప్ గ్రీన్ ఇంధనాలు, శక్తి, సమర్థవంతమైన పరిష్కారాలకు ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు.

జెడ్ బ్లాక్ నూతన టీవీసీ విడుదల

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ప్రముఖ అగరబత్తుల బ్రాండ్ అయిన జెడ్ బ్లాక్, క్రికెట్ లెజెండ్ భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ ఎం ఎస్ ధోనీతో కూడిన జెడ్ బ్లాక్ 3-ఇన్-1 ప్రీమియం అగరుబత్తీల కోసం తన తాజా టీవీ సీ ప్రచారాన్ని మన్ కీ శాంతి పేరుతో ప్రారంభించింది. సమతుల్యమైన మరియు సంపూర్ణమైన జీవితం కోసం రోజువారీ ప్రార్థనలను ఒకరి దినచర్యలో చేర్చడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం ఈ ప్రచారం లక్ష్యం అని జెడ్ బ్లాక్ రీజినల్ కోఆర్డినేటర్ చెప్పారు. జెడ్ బ్లాక్ గత 6 సంవత్సరాలుగా బ్రాండ్ అంబాసిడర్‌గా ఎం ఎస్ ధోనితో నిరంతర సహకారం అందించడం వలన ప్రజలు పాజ్ చేయడానికి, ప్రతిబింబించేలా , అంతర్గత శాంతి మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించే అభ్యాసంలో పాల్గొనేలా ప్రోత్సహించడానికి ప్రయత్ని స్తున్నారన్నారు. ఈ నూతన టివిసికు మంచి ఆదరణ లభించిందని చెప్పారు.

జీసీసీ డ్రైవర్‌లకు జీతాలు పెంపు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : గిరిజన సహకార సంస్థ(జిసిసి) ద్వారా రేషన్ నిత్యావసర సరుకులు గిరిజనులకు పంపిణీ జరుగు తోందన్న విషయం అందరికీ తెలిసిందే. గత 20 సంవత్సరాలుగా డ్రైవర్ లకు కనీస వేతనం అందాలని డ్రైవర్లు చాలా సంవత్సరాలుగా విజ్ఞప్తి చేస్తున్నారు. గిరిసీమల్లో రేషన్ సరుకులు అందించే వారికి ఎలాగైనా కనీస వేతనం ఇవ్వాలనే ఉద్దేశంతో జిసిసి చైర్మన్ శోభా స్వాతి రాణి, ఎండి సురేష్‌లు డ్రైవర్‌లకు కనీస వేతనాలు అందేలా చర్యలు చేపట్టారు. సుమారు రూ. 5000 నుంచి రూ. 6000 వరకు పెంచటం జరిగిందని తెలిపారు. రూ.15000 తీసుకుంటున్న వారికీ రూ. 20800 అందేలా చర్యల తీసుకొని 55 డ్రైవర్ల కుటుంబాలకు న్యాయం చేశారు. ఈ అవకాశం కలిపించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జిసిసి చైర్ పర్సన్ స్వాతిరాణి ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు.

ఎన్‌హెచ్‌ఆర్‌పీసీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా గణేశ్వరరావు

విశాలాంధ్ర - మాకవరపాలెం : నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌పిసి) అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా మాకవరపాలెం మండలం తామరం గ్రామానికి చెందిన కోసూరు గణేశ్వరరావు నియమితులయ్యారు. రిటైర్డు ఉపాధ్యాయులు అయిన గణేశ్వరరావు ఎన్‌హెచ్‌ఆర్‌పిసి జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ జారీ చేసిన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా గణేశ్వరరావును మండలంలోని ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు.

ఎకో వైజాగ్ అభివృద్ధికి యువత, స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం కావాలి

కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖ నగరాన్ని పరిశు భ్రంగా తీర్చి దిద్దేందుకు నగరంలో గల యువత, స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం కావాలని, ఎకో వైజాగ్ అభివృద్ధికి సహకరించాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ అన్నారు. ఆదివారం జీవీఎంసీ , రోట్రాక్ట్ క్లబ్ ఆఫ్ గీతం విద్యార్థులు సంయుక్తంగా ఋషికొండ సముద్రతీరంలో పరిశుభ్రత, స్వచ్ఛత కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు. రుషికొండ బీచ్ పరిశుభ్రత కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ , రోట్రాక్ట్ క్లబ్ ఆఫ్ గీతం , రోటరీ క్లబ్ ఆఫ్ పెరల్ సిటీ విద్యార్థులు, అధ్యాపకులు, ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని, జీవీఎంసీతో కలిసి బీచ్ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించినందుకు అందరికీ ముందుగా కృతజ్ఞతలు తెలిపారు.. విశాఖ నగరాన్ని మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు జీవీఎంసీ చాలా కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అందులో భాగంగా "ఎకో వైజాగ్" అనే కార్యక్రమాన్ని జీవీఎంసీ ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా బీచ్ తీర ప్రాంతాల్లో వ్యర్థాలను వెలికి తీసేందుకు బీచ్ స్వీపింగ్ మిషన్స్ ద్వారా సముద్ర ప్రాంతాలను అందంగా తీర్చిదిద్దే కార ్యక్రమాలు చేపట్టడం జరుగు తుందన్నారు. నగరంలో గల ప్రజలు ఇంటిలో, పరిసరాలలో పరిశుభ్రతను పాటించడం, నీటిని ఆదా చేసే సంర క్షించడం, ప్రతి ఇంటిలో మొక్కలను నాటి, చెట్లను పెంచి నగరంలో వచ్చదనానికి ప్రాధాన్యతనివ్వడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధిస్తూ ,ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించడం, ప్రజా రవాణాను, విద్యుత్ వాహనాలను, సైకిళ్ళను వినియోగించడం ద్వారా కాలుష్యాన్ని అరికట్టుటకు సహకరించడం ద్వారా విశాఖ నగరం పరిపూర్ణ పరిశుభ్ర నగరంగా ఆవిర్భవిస్తుందన్నారు. తద్వారా ప్రజాజీవన మనుగడ ఆహ్లాదంగా, ఆరోగ్యంగా ఉంటుందని , అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ముఖ్యంగా స్వచ్ఛంద సంస్థలు, యువత ,ప్రభుత్వ-ప్రైవేటు సంస్థలు ముందుకు రావాలని కమిషనర్ అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న రోటరీ క్లబ్ ప్రతినిధులు, గీతం విద్యార్థులు, అధ్యాపకులను కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, సీఎంఓహెచ్ డాక్టర్ నరేష్ కుమార్, రెండవ జోనల్ కమిషనర్ కే కనకమహాలక్ష్మి, ఎఏంఓ హెచ్ డాక్టర్ కిషోర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు, ఫిల్మ్ యాక్టర్ రోహన్, గీతం రోట్రాక్ట క్లబ్ ప్రతినిధులు రొటేరియన్ డాక్టర్ స్వాతి చిక్కాల డాక్టర్ జి.అశ్వన్, జస్వంత్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కిషోర్ కుమార్ చౌహన్ తదితరులు పాల్గొన్నారు.

సంతోషిమాత వార్షికోత్సవంలో భక్తులు పాల్గొనండి

విశాలాంధ్ర - రావికమతం : మండల కేంద్ర సంతోషిమాత ఆలయ వార్షికోత్సవం ఈ నెల 30 బుధవారం నిర్వహించ నున్నామని ఆలయ ధర్మకర్త ఉగ్గిన అప్పారావు తెలిపారు. ఈ ఆలయం నిర్మించి 15 ఏళ్లు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా బుధవారం అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్న మన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు తరలిరావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా భారీ అన్న సంతర్పణ కూడా నిర్వహించేందుకు నిర్ణయించమన్నారు.

దారాలమ్మకు మంగళసూత్రాల వితరణ

విశాలాంధ్ర - సీలేరు : జికేవీధి మండలం దారకొండ శ్రీదారాలమ్మ అమ్మవారికి తుని వాస్తవ్యులు వాసం నూకరాజు, వాసం మంగమ్మ దంపతుల కుమారుడు వాసం శ్రీనివాస్, దారకొండ, సీలేరు పంచాయతీ సెక్రటరీ, బచ్చల చిట్టిబాబు, బచ్చల చక్రం, బచ్చల జాన్సి, బచ్చల రోహిత్ వీరందరూ కలిసి శ్రీదారాలమ్మ అమ్మవారికి అరతులం బంగారం మంగళసూత్రాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు ఆలయ అర్చకుడు ప్రసాదుకు వీటిని అందజేశారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

రామాలయంలో సరస్వతి పూజా కార్యక్రమం

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండల కేంద్రంలోని రామాలయంలో సరస్వతి దేవి పూజా కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. శ్రావణమాసం ఏకాదశి సందర్భంగా కిందివీధిలో గల రామాలయంలో విద్యార్థులతో సరస్వతి దేవికి పూజలు చేయించారు. ఈ పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

7న నూకాంబిక అమ్మవారి ఆలయ పునః నిర్మాణ పనులు ప్రారంభం

బీఈవో బండారు ప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ఉత్తరాంధ్ర జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానంలో దేవాలయ పునః నిర్మాణ పనులు సెప్టెంబరు 7న ప్రారంభిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ బండారు ప్రసాద్ , ప్రజావేక్షకులు దాడి జైవీర్ తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ అమ్మవారి దేవస్థానంలో దేవాలయము నిర్మాణము, ప్రాకార మండపములు మొదలగు నిర్మాణపు పనులు చేపట్టు విషయంలో మంత్రి గుడివాడ అమర్నాథ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి మాజీ ప్రతిపక్షనేత, మాజీ మంత్రివర్యులు దాడి వీరభద్రరావు, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు దాడి జయవీర్, వై.ఎస్.ఆర్.సి.పి. పార్లమెంటు పరిశీలికులు దాడి రత్నాకర్ పట్టణ పెద్దలు దేవాలయమునకు విచ్చేసినప్పుడు అమ్మవారి ప్రధాన ఆలయము ప్రస్తుత కట్టడము నిర్మాణములు సుమారు 80 సంవత్సరముల పై బడినందున, దేవాలయము దినదినాభివృద్ధి చెంది భక్తులు అధిక సంఖ్యలో దర్శనార్థము విచ్చేయుచున్నందున, ప్రస్తుత ఉన్న దేవాలయ ప్రాంగణ వైశ్యాలము చాలనందున భక్తుల భద్రత దృష్ట్యా, భవిష్యత్లో భక్తుల పెరుగుదలకు క్రమానుగుణంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పనలో భాగంగా దేవాలయం స్థల విస్తీర్ణము పెంచి, ప్రధాన దేవాలయము రాతి కట్టడంతో పునః నిర్మాణము చేయుట అత్యంత అవశ్యకమని భావించారని తెలిపారు. విషయములు దృష్టిలో ఉంచుకొని ఇంజనీరింగు అధికారులతోను సుదీర్ఘంగా చర్చించి, శ్రీ నూకాంబిక అమ్మవారి మూలవిరాట్కు యథా స్థానంలో పూర్తి పరిరక్షణ కల్పిస్తూ మొదటి విడతలో రాతి కట్టడంతో దేవాలయం పునః నిర్మాణము, అనివెట్టి మండపం పనులు 3.05 కోట్లు గర్భాలయం మొత్తం రాతి కట్టడంతో నిర్మాణం చేపట్టుటకు, గర్భాలయం గోపురం మాత్రమే. ఇటుకతో నిర్మాణం చేయుటకు, గర్భాలయం ప్రసుత్తం యున్న పొడవు 14 అడుగులు, వెడల్పు 14 అడుగులకు ఉన్న వాటిని నిర్మాణం చేపట్టిన తరువాత పొడవు 17 అడుగుల 11 అంగుళలు, వెడల్పు 17 అడుగుల 11 అంగుళలు, ద్వారబంధం ప్రసుత్తం యున్న వెడల్పు 4 అడుగులు. స్థానంలో వెడల్పు 5 అడుగులు పెంచుట జరుగుతుందని తెలిపారు. అంతరాలయం ప్రసుత్తం యున్న పొడవు 12 అడుగులు, వెడల్పు 14 అడుగులకు 3 అడుగులు యున్న స్థానంలో నిర్మాణం చేపట్టిన తరువాత పొడవు 17 అడుగుల 11 అంగుళలు, వెడల్పు 15 అడుగుల 3 అంగుళలు, జరుగుచున్నది. ద్వారబంధం 5 అడుగుల వెడల్పు చేయడం జరుగుతుంది అన్నారు. అనివెట్టి మండపం ప్రసుత్తం యున్న పొడవు 27 అడుగులు, వెడల్పు 35 అడుగులకు ఉన్న వాటిని నిర్మాణం చేపట్టిన తరువాతపొడవు 55 అడుగులు, వెడల్పు 45 అడుగుల 6 అంగుళలతో సువిశాలమైన అనివెట్టి మండపం నిర్మాణం చేపట్టున్నట్లు తెలిపారు.రెండవ విడతలో ప్రాకార మండపం మిగిలిన అనివెట్టి మండపం పనులు నిర్మాణములు 5 కోట్లుతో ప్రణాళికలు సిద్ధం చేయగా ప్రాకార మండపం ప్రసుత్తం పొడవు 98 అడుగులు, వెడల్పు 60 అడుగులు ఉన్న వాటిని నిర్మాణం చేపట్టిన తరువాత తూర్పు దిశగా యున్న 9 అంతస్థుల రాజగోపురమును కలిపిచూ అదనంగా దక్షిణం, పడమర, ఉత్తరం వైపులలో మూడు 3 అంతస్థుల నూతన రాజగోపురములతో, పొడవు 175 అడుగులు, వెడల్పు 94 అడుగులతో సువిశాలమైన, హిందూ సంస్కృతి సాంప్రదాయలను ప్రతిబింబించే భక్తులకు ఆహ్లాదకరమైన భక్తి వాతావరణంను కల్పించే ప్రాకార మండపం మిగిలిన అనివెట్టి మండపం పనులు నిర్మాణములు చేపట్టుటకు దేవదాయ ధర్మదాయ శాఖ ఇంజనీరు అధికారులచే ఎస్టిమేట్సు, ప్లాన్లు తయారు చేసినట్లు తెలిపారు.మిగిలిన అనివెట్టి మండపం పనులు నిర్మాణములు పనులకు శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానములు శ్రీవాణి ట్రస్టు నుండి 1.5 కోట్లు రూపాయిలను మంజూరు చేశారని తెలిపారు.

శ్రీ అమ్మవారి కొత్త అమావాస్య వార్షిక జాతర మహెూత్సవములు ఏప్రిల్ 8, 2024 ది నుండి ప్రారంభమగు లోపల దేవాలయం అభివృద్ధి పనులు పూర్తి చేయవలసి ఉందన్నారు. వేద పండితులు సలహాలు, సూచనలు తీసుకొని శ్రీ అమ్మవారి దేవాలయం పునః నిర్మాణము చేయు సందర్భంగా సెప్టెంబర్ 7 నుండి మూలవిరాట్ దర్శనములు నిలిపివేసి తాత్కాలికంగా దేవస్థానం కళ్యాణమండపం నందు శ్రీ అమ్మవారి బాలలయం ఏర్పాటు చేసి శ్రీ అమ్మవారికి ఉత్సవమూర్తి దర్శనములు కల్పించడానికి నిర్ణయించట్లు తెలిపారు. ప్రతిరోజు శ్రీఅమ్మవారి మూలవిరాట్ జరుగు నిత్య భాగకైంకర్యాలు, భోగములు వగైరాలు ఆగమ అనుసారం ఏకాంతంగా నిర్వహించ బడును. అదే విధంగా దేవస్థానం కళ్యాణమండం నందే ఏర్పాటు చేసిన శ్రీ ఉత్సవమూర్తి అమ్మవారి కూడా నిత్య భాగకైంకర్యాలు యుథావిధంగా నిర్వహించబడును. శ్రీ అమ్మవారి బాలాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ అమ్మవారికి రూ? 100/- టిక్కెటు తీసుకొన్న భక్తులకు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వారి చేతుల మీదగా దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ఆవుపాలుతో అభిషేకం చేసుకొనే అవకాశం%అ% మధ్యాహ్నం 12 గంటల తరువాత కుంకుమతో అభికేషం చేసుకొనే అవకాశం కల్పించబడును. ప్రతిరోజు శ్రీ అమ్మవారికి బాలాలయం నందు లక్ష్మి హెూమం జరుపబడునని తెలిపారు. భక్తులు దేవస్థానం వారికి సహకరించవలసినదిగా వారు కోరారు.

అంధుల క్రికెట్లో ఆదివాసి యువతి సత్తా

విశాలాంధ్ర - హుకుంపేట : మండలంలో గల మెరక చింత పంచాయతీ రంగసింగి పాడు గ్రామానికి చెందిన వలసనా యిని రవణి ఇంగ్లం డ్లోని బర్మింగ్హామ్ ఎడ్జ్బస్టన్ మైదానంలో జరిగిన ఇంటర్నేషనల్ బ్లైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ (ఐబీ ఎస్ఏ-2023) ప్రపంచ క్రీడా పోటీల్లో భారత మహి ళల అంధుల జట్టు తో కలిసి ఆడి విజయం సాధించడం పట్ల ఎంతో గౌరవంగా ఉందని జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నైని సత్తిబాబు, స్థానిక ఎంపీటీసీ నైని రజినిలు అన్నారు. ఆదివారం వారు స్థానిక ప్రెస్ క్లబ్ నందు విలేకరులతో మాట్లాడుతూ తమ పంచాయతీకి చెందిన ఆదివాసి మహిళ కావడం తో ఈ ఘనతపై తల్లిదండ్రులతోపాటు, పంచాయతీ ప్రజలకు, మండలానికి దక్కుతుం దని ఆనందం వ్యక్తం చేశారు. భీమిలి బీచ్రోడ్డులోని చినజీయర్ స్వామి ఆశ్రమంలోని నేత్ర విద్యాలయంలో చదువు తూ జట్టుకు ఎంపికైందని పేర్కొన్నారు. వలసనైని రవణి మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆశాభా వం వ్యక్తంచేశారు.

ఓటర్ సర్వేను పక్కాగా నిర్వహించండి

రెవిన్యూ అధికారులకు సూచించిన జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్

విశాలాంధ్ర - చింతపల్లి : ఓటరు సర్వేను పక్కాగా నిర్వహించాలని, మరణ ధ్రువీకరణ పత్రం కలిగిన మృతుల ఓట్లను తక్షణమే తొలగించాలని అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కొయ్యూరు, జీకేవీధి. చింతపల్లి మండలాలకు చెంది న రెవెన్యూ అధికారులు, బూత్ లెవెల్ అధికారు బీఎల్‌వో) లతో శనివారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ లెవెల్ అధికారులు ప్రతి గృహాన్ని సందర్శించి జాబితా ఆధారంగా ఓటర్ల సమాచారాన్ని సేకరించాలన్నారు. జాబితాలో ఉన్న ఓటర్ల సమగ్ర సమాచారం తీసుకోవాలన్నారు. ఓటరు డోర్ నంబరు, ఫొటో, చిరునామాను పరిశీలించాలన్నారు. అర్హత ఉండి ఓటు హక్కులేని వారిని ఫారం-6తో దరఖాస్తు తీసుకుని ఓటరుగా చేర్పించాలన్నారు. ఒక కుటుంబంలో ఎక్కువ మంది ఓటర్లు ఉంటే అందరికి ఒకే డోర్ నంబరు నమోదు చేయాలన్నారు. బూత్ పరిధిలో దివ్యాంగులు ఉంటే సదరం ధ్రువీకరణ పత్రాన్ని అప్లోడ్ చేయాలన్నారు. ఫారం-7 ద్వారా మరణ ధ్రువీకరణ పత్రం ఉంటే మృతుల ఓటర్లను తొలగించాలన్నారు. స్థానికుల సమాచారం ఆధారంగా ఓటర్లు ఇతర ప్రాంతాలకు వెళ్లి ఉంటే యాప్లో వివరాలు నమోదు చేయాలన్నారు. డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించాలన్నారు. ఫారం-8 ద్వారా ఓటర్ల పేర్లు, చిరునామా, ఇతర వివరాలు మార్పులు, చేర్పులు ఉన్నట్లయితే సరిచేయాలన్నారు. ఓటరు, సర్వేను బీఎల్‌వోలు సీరియస్‌గా తీసుకోవాలన్నారు. సరైన కారణాలు లేకుండా ఒక్క ఓటును కూడా తొలగించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు తహసీల్దార్లు లత్సా పాత్రుడు, ఎస్ఎల్‌వి.ప్రసాద్, తిరుమలరావు, ఏవో మదుసూదన రావు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

స్వయం భూ విఘ్నేశ్వర ఆలయంలో నవరాత్రి ఉత్సవ రాట

చోడవరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

విశాలాంధ్ర - చోడవరం : రాష్ట్రంలోని స్వయం భూ దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్వితమైన పురాణ చరిత్ర ప్రసిద్ధి చెందిన చోడవరం స్వయం భూ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో గణపతి నవరాత్రి ఉత్సవములకు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ చేతుల మీదుగా ఆదివారం ఉత్సవ రాట వేశారు. సెప్టెంబర్ 18 నుండి 26 వరకు గణపతి నవరాత్రి ఉత్సవములు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచలి చలపతిరావు తెలియజేశారు. వేకువ జామున సుప్రభాత సేవతో ఆరంభించి తదుపరి పురుష సూక్త విధానంలో స్వామి వారి మూల విరాట్ విగ్రహానికి పంచామృత, నారికేల, సుగంధ ద్రవ్య జలాలతో అభిషేకించి తదనంతరం నూతన వస్త్రాలు, వివిధ పుష్ప మాలలతో అలంకరణ, విశేష పూజలు, జరిపిన అనంతరం ధర్మకర్తల మండలి, ఎమ్మెల్యేచే ఉత్సవ రాట వేశారు. నవరాత్రుల్లో ఆలయంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని రకాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు కార్యనిర్వహణ అధికారి ఎస్.వి.వి సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీ పి. జయదేవ్, ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పల సతీష్ సభ్యులు ఆత్రేయపురపు రమేష్, గాడి. నాగేశ్వరరావు, ఎలమర్తి బాబ్జి, నల్లమిలి శ్రీలక్షి అందే నాగలక్ష్మి, బలిరెడ్డి నాగమణి, ఎర్రా దేవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యరావు, వడ్డాది నరసింహ మూర్తి పంతులు, ఒరుగంటి నెహ్రూ, జ్యోతుల రమేష్, ఆలయ అర్చకులు కొడమంచిలి వెంకట్రావు, భక్తులు, పూర్వపు కమిటీ సభ్యులు సేవకులు పాల్గొన్నారు.

సృజనవాణి స్వచ్ఛంధ సంస్థ ద్వారా స్కాలర్‌షిప్

విశాలాంధ్ర - వి.మాడుగుల : విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువు మధ్యలో మానేయ కుండా వారిని ఆర్థికంగా ఆదుకోవాలన్న లక్ష్యంతోనే సృజనవాణి స్వచ్ఛంధ సంస్థ మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్ ప్రతీ ఏటా అందిస్తుందని సంస్థ ప్రతినిధి శ్రీకాంత్ పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం ఈ సంస్థ ద్వారా 250 మందికి పైగా విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఈ సంవత్సరం ఉపకార వేతనాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసెన్, డిప్లమో, నర్సింగ్, బిఈడి, డిఈడి కోర్సుల్లో ప్రధమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. అర్హులైన వారు ఆన్‌లైన్‌లో సెప్టెంబర్ 10వ తేదీ లోపను అప్లై చేసుకోవాలన్నారు. విద్యార్థులను మౌళిక రాత పరీక్ష, విద్యార్థి ఆర్థిక, ప్రతిభ ఆధారంగా ఎంపిక చేయడం జరుగు తుందన్నారు. ఇతర వివరాల కోసం 7989947349, 9618074436 నెంబర్లను సంప్రదించాలన్నారు.

బడి బయట ఉన్న బడి ఈడు పిల్లలను జీఈఆర్ సర్వే ద్వారా గుర్తించండి

విశాలాంధ్ర - చింతపల్లి : మండలంలోని బడి ఈడు పిల్లలు బడి బయట ఉండడానికి గల కారణాలను జీ ఈ ఆర్ సర్వే ద్వారా గుర్తించి అటువంటి వారిని బడిలో చేర్పించేందుకు కృషి చేయాలని ఎంపీడీవో ఆశాజ్యోతి అన్నారు. మండల విద్యాశాఖ అధికారులు పనసల ప్రసాద్, బోడం నాయుడు లతో కలిసి జీ ఈ ఆర్ సర్వేపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సర్వేలో వాలంటీర్లు బడికి రాని ఐదేళ్ళ నుండి పద్దెనిమిదేళ్ల లోపు బడికి మానేసిన పిల్లలను గుర్తించి వారిని మరలా బడిలో చేర్పించేందుకు కృషి చేయాలని, అదే క్రమంలో వారి వివరాలను నమోదు చేయాలని ఆమె సూచించారు. ఈ సర్వేలో డ్రాపవుట్ లు ఎందు నిమిత్తం బడికి మానేశారు, తదితర వివరాలను సేకరించాలని, వారి స్థితిగతులను బట్టి గ్రూపులుగా నమోదు చేసి బడి ఈడు గల పిల్లలందరూ బడిలో ఉండే విధంగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

సికిల్ సెల్ ఎనిమియా వ్యాధితో అంగన్వాడి కార్యకర్త మృతి

విశాలాంధ్ర - చింతపల్లి : సికిల్ సెల్ ఎనిమియా వ్యాధితో బాధపడుతూ అంగన్వాడి కార్యకర్త గెమ్మెలి భూదేవి (42) మృతి చెందిన సంఘటన శనివారం మండలంలోని పెదబరడ పంచాయతీ దిగుపాకల గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు అందించిన వివరాలిల ప్రకారం దిగువ పాకల గ్రామంలో అంగన్వాడి కార్యకర్తగా విధులు నిర్వహిస్తున్న భూదేవి చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు అన్ని విధాల ముందుండేదని, ఈ క్రమంలో ఆమె ఆరోగ్యం క్షీణిస్తున్నా, విధి నిర్వహణలో భాగంగా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు ఎనలేని సేవ చేసేదన్నారు. అటువంటి భూదేవి అనారోగ్యం పాలై మృతి చెందడం బాధాకరమైన విషయమన్నారు. భూదేవి అకాల మరణంతో శిశు సంక్షేమ శాఖ ఉద్యోగస్తులు, తోటి అంగన్వాడీ కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. విషయం తెలుసుకున్న ఐసిడిఎస్ సిడిపిఓ రమణి, ఏసిడిపిఓ రామలక్ష్మి, అంగన్వాడి సూపర్వైజర్లు విజయ కుమారి, గౌహరున్నీషా లు భూదేవి మృతదేహాన్ని ఆదివారం సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రాజెక్టు చింతపల్లి కార్యాలయపు పరిధిలో లంబసింగి సెక్టార్, చిట్రాలగొప్పు అంగన్వాడీ కార్యకర్త అయిన గెమ్మెలి భూదేవి (42 సం) 2007 సంవత్సరంలో చిట్రాలగొప్పు అంగన్వాడీ కార్యకర్తగా విధులలో జాయినయి, అంగన్వాడీ కార్యకర్తగా తన పరిధిలో ఎంతో సేవ చేసిన భూదేవి సేవలకు గాను 2013, 2023 లలో బెస్ట్ అంగన్వాడి కార్యకర్తగా బహుమతి పొందిందన్నారు. ప్రాజెక్టు కార్యాలయం పరిధిలో పర్యవేక్షకురాళ్లతో, సిబ్బందితో ఎంతో విధేయత గా ఉండి తన విధులను సక్రమంగా నిర్వర్తించే భూదేవి తోటి అంగన్వాడీ కార్యకర్తలతో ఎంతో ఆప్యాయంగా పలకరించి, తన పరిధిలో ఎటువంటి పనైనా చేసి సహకరించేదన్నారు. అంగన్వాడి కేంద్ర రికార్డులు, నివేదికలు, ఎప్పటికప్పుడు అందించి పర్యవేక్షకురాళ్ల తో ఎంతో గౌరవంగా నడుచుకునే ఈమె అంగన్వాడి కేంద్ర లబ్ధిదారులతో ఎప్పుడు అందుబాటులో ఉండి పిల్లలు, గర్భవతులు, బాలింతలను, ఎప్పటికప్పుడు వారి యోగక్షేమాలను, ఆరోగ్యమును చూసుకుంటూ వారికి అందుబాటులో ఎంతో సేవ చేసే భూదేవి మరణం ఎంతో బాధాకరమని, ఆమె పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతిని చేకూర్చాలని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.